11.10.2003

డిసిఎమ్ (ఎన్‌పిడి) నెం. 317/09.39.00/2003-04

ఛైర్మన్/మేనేజింగ్ డైరెక్టర్
అన్ని ప్రభుత్వ/ప్రయివేటురంగ బ్యాంకులు/విదేశీ బ్యాంకులు
సహకార బ్యాంకులు/ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు

ఆర్యా,

**స్వచ్ఛమైన నోటు విధానం / నోట్ల ప్యాకెట్ల బంధనం-స్టిక్కర్ల ఉపయోగం మొ॥**

నోటు ప్యాకెట్లను భద్రంగా ఉంచేందుకు కాగితం/పాలిమర్ పట్టీలను బ్యాంకులు ఉపయోగించాలని మా గస్తీ పత్రం (డిసిఎమ్ (ప్లానింగ్) నెం. 474/10.36.00/2002.03) 13.9.2002, సూచించాం.

2. పాతబడిన కరెన్సీ నోట్లను ఆర్‌బిఐకు పంపునపుడు పిన్ను కొట్టి కట్టలుగా పంపే విధానానికి స్వస్తి పలికి స్వచ్ఛమైన నోట్ల విధానం బ్యాంకుల్లో అమలు పరిచేందుకు మీరు చేసే యత్నాలను అభినందిస్తున్నాం. కొన్ని బ్యాంకులు నోటు ప్యాకెట్లను స్టిక్కర్లతో అతికించి/లేబుల్స్‌ను అతికించి (పైన లేదా అడుగున) ఉంచుతున్నట్లున్నది మా దృష్టికి వచ్చింది. ఆర్‌బిఐ కార్యాలయాలు, బ్యాంకులు, బ్యాంకు వినియోగదార్లు అటువంటి నోటు ప్యాకెట్లను విప్పడానికి యత్నిస్తున్నపుడు నోట్లు నష్టమవుతున్నాయి. స్టిక్కర్లు అంటించిన నోటు ప్యాకెట్లు లేదా లేబుల్స్ అతికించిన నోట్లు పైన అతికిన నోట్లతోపాటు అడుగున నోట్లు కూడా కరెన్సీ ధ్రువీకరణ, ప్రక్రియ విధానం (కధ్రుప్రవి/సివిపిఎస్)లో కూడా ఇబ్బందులను సృష్టిస్తున్నాయి. కాబట్టి మీరు మీ అన్ని శాఖలకు (కరెన్సీ చెస్టు శాఖలతోసహా) స్టిక్కర్లను, లేబుళ్ళను అతికించవద్దని సూచించవలసినదిగా సలహా ఇస్తున్నాం. బదులుగా కాయితం/పాలిమర్ పట్టీలను/ట్వైన్‌దారం ఉపయోగించమని కోరుతున్నాం. దీనికి విరుద్ధంగా

నోటు ప్యాకెట్లు ఏవయినా స్టిక్కర్లతో లేబుళ్ళతో అతికించి ఆర్‌బిఐకు పంపితే వాటిని సంభందిత బ్యాంకు యొక్క స్థానిక కరెన్సీ చెస్టులకు డెబిట్ చేయడం జరుగుతుంది. సదరు సొమ్ము మొత్తాన్ని బ్యాంకు ఖాతా ఖర్చుగా సూచిస్తారు.

3. కొన్ని కరెన్సీ చెస్టులవారు పిన్ను కొట్టిన ప్యాకెట్లను, పాతబడిన నోట్లను కలిపి ఆర్‌బిఐ జారీ కార్యాలయాలకు చెల్లింపు చేస్తున్నారు. అలా చేయడం బ్యాంకింగ్ నియమావళి చట్టం 1949లోని సెక్షన్ 35 ఎ ప్రకారం జారీ చేసిన 7.11.2001 నాటి ఆర్‌బిఐ నిర్దేశాన్ని బ్యాంకులు ఉల్లంఘించినట్లే. కాబట్టి సదరు ఉల్లంఘనలకు నగదు దండన విధిస్తారు. కాబట్టి మీరు మీ కరెన్సీ చెస్టు శాఖలను పాతబడిన నోట్లను ఆర్‌బిఐకి/ఇతర కరెన్సీ చెస్టులకు పిన్ను కొట్టని స్థితిలోనే చెల్లింపు చేయండని ఆదేశించండి.

దయచేసి ఈ లేఖ అందుకున్నామని తెలపండి.

మీ విధేయుడు

**(వి.ఆర్.గయక్వాడ్)**

చీఫ్ జనరల్ మేనేజర్